# టిబెట్ విషయంలో సర్దార్ పటేల్ లేఖలో వాస్తవం లోపించింది

**లా స్కూల్ పాలసీ** **అతుల్ భరద్వాజ్**

**అనువాదం : యార్లగడ్డ వెంకట రావు.**

# భారత చైనా సంబంధాల ప్రారంభ సంవత్సరాల విశ్లేషణ

ప్రస్తుతం కొనసాగుతున్న భారత-చైనా సరిహద్దు వివాదంపై నిందను నెహ్రూపై పాక్షికంగా(కొంతమేరకు) మోపడానికి సర్దార్ పటేల్ 1950, నవంబరు 7న నెహ్రూకు టిబెట్ లోని పరిస్థితులపై వ్రాసిన ప్రఖ్యాతిగాంచిన లేఖపై ఆధారపడుతున్నారు. ఈ వ్యాసంలో నేను ఆ లేఖ యొక్క ఆధారాలను పరిశీలిస్తున్నాను.

1950ల ప్రారంభంలో నెహ్రూ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపైన జరిగిన మొదటి ప్రత్యక్ష దాడి (ఉత్తరం). చైనాపై భారత దేశం యొక్క వైఖరిని రూపొందించడంలోనూ, చైనాను విశ్వసించలేమని చాలా మంది భారతీయులను ఒప్పించడం లోనూ ఈ లేఖ భారీ ప్రభావాన్ని చూపింది. చైనా వారు ఎంతటి మోసగాళ్ళో, వారిని నమ్మిన నెహ్రూ ఎంతటి అమాయకుడో నిరూపించడానికి తరచుగా ఈ లేఖను ఉపయోగిస్తున్నారు. కానీ ఈ లేఖలో నివేదించిన వాస్తవాలు ఎంత ఖచ్చితమైనవి అన్నదే ప్రశ్న? ఉదాహరణకు, ఈ లేఖలో ఒక చోట పటేల్ ఇలా వ్రాశారు:

"ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రవేశాన్ని సమర్థించడంలోనూ, ఫార్మోజా సమస్య విషయంలో అమెరికానుండి హామీ పొందే విషయంలోనూ గత కొద్దినెలలుగా రష్యా శిబిరం వెలుపల మనం ఆచరణలో ఏకాకులుగా ఉన్నాము."

కమ్యూనిస్టు చైనాను గుర్తించడంపై అంతర్జాతీయ చర్చలపై పటేల్ అంచనా సరైనది కాదని చారిత్రిక వాస్తవాల పరిశీలన సూచిస్తున్నది. చైనాను గుర్తించడంలో నెహ్రూ ఒంటరిగా లేడు, ఐక్యరాజ్యసమితి యొక్క భద్రతామండలిలో చైనా రిపబ్లిక్ (ROC) స్థానాన్ని ప్రజా చైనా రిపబ్లిక్ (PRC) భర్తీ చెయ్యాలనే విషయంలో కమ్యూనిస్టుయేతర శిబిరంలో ఆసక్తి ఉన్న ఏకైక నాయకుడేమీ కాదు నెహ్రూ. ఏ అంతర్జాతీయ పరిస్థితులలో నెహ్రూకు పటేల్ లేఖ వ్రాశాడో, నెహ్రూ నిర్ణయాన్ని ప్రభావితం చేసిన అంశాలు ఏమిటో పరిశీలించడానికి చాలా తక్కువ ప్రయత్నం జరుగుతున్నందున ఇటువంటి అపోహలు విస్తరిస్తూనే ఉన్నాయి.

"ప్రజా విముక్తి యుద్ధం" "ప్రాధమికంగా గెలిచింది", మరియు తన ప్రభుత్వం యావత్ చైనా ప్రజలకీ ఏకైక న్యాయమైన ప్రతినిధి అని1949, అక్టోబరు 2న తియన్మన్ స్క్వేర్ వద్ద మావో సె-టుంగ్ ప్రకటించాడు. 1949లో జరిగిన అతి పెద్ద భౌగోళిక రాజకీయ పరిణామాలలో ఇది ఒకటి. చైనా ప్రధాన భూభాగం కమ్యూనిస్టుల స్వాధీనం అవడం వలన తలెత్తిన పరిణామాలను గురించిన చర్చలలో ఆంగ్లో-అమెరికన్లు చిక్కుకున్నారు. కమ్యూనిస్టు చైనాతో ఎలా వ్యవహరించాలనే విషయంలో బ్రిటిష్ మరియు అమెరికాలు భిన్నాభిప్రాయం కలిగి ఉన్నాయి.

అమెరికా విదేశాంగ కార్యదర్శి డీన్ అచెసన్ మరియు బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి ఎర్నెస్ట్ బెవిన్ భేదాభిప్రాయాలను పరిష్కరించుకోవడానికి కలిశారు. స్వతంత్ర, చైనా విధానాలను అనుసరించడానికి చివరకు వారిరువురూ ఒక అంగీకారానికి వచ్చారు. పెకింగ్ నుండి దూరంగా ఉంటే వాషింగ్టన్ కన్నా లండన్ నష్టపోయేది ఎక్కువ కావడమే, కమ్యూనిస్టు చైనాతో ఎలా వ్యవహరించాలి అనే విషయంలో ఆంగ్లో-అమెరికన్ల మధ్య భిన్నాభిప్రాయానికి ప్రధాన కారణం. 1940 చివరలో జరిగిన బ్రిటిష్ మంత్రివర్గంలో చర్చ ప్రకారం:

"యునైటెడ్ కింగ్ డమ్ కంటే అమెరికాకు చైనాలో ఉన్న వాణిజ్య ప్రయోజనాలు చిన్నవి, కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఏకంగా ఆర్థిక (యుద్ధానికి) పోరాటానికి వెళ్ళే దశకన్నా ముందే, ప్రారంభం లోనే తమ నష్టాలను

తగ్గించుకోవాలనే సూచనలు కూడా ఉన్నాయి... ఆర్ధిక (యుద్ధానికి) పోరాటాన్ని చెయ్యడానికి ఏమైనా చెయ్యడం నుండి ఇతర ప్రభుత్వాలను, ప్రత్యేకించి అమెరికన్లను మనం నిరుత్సాహపరచాలి."

అమెరికా విదేశాంగ శాఖ చైనాపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని 1949, అక్టోబరు 6 నుండి 8వరకు జరిపింది. అందులో మావో సే-టుంగ్ కు అనుకూలంగా చాంగ్ కై షేక్ ను వదిలి పెయ్యాలనే తన వాదనను బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి బెవిన్ వినిపించాడు. ఆ సమావేశంలో చైనాకు గుర్తింపు ఇవ్వడానికి, ఐక్యరాజ్య సమితిలో దానికి స్థానం ఇవ్వడానికి అనుకూలంగా అభిప్రాయం వెలువడింది. అయితే, కమ్యూనిస్టు చైనాతో దౌత్య సంబంధాలు ఎప్పుడు ఏర్పరచుకోవాలి అనే విషయంలో అమెరికా బ్రిటన్ తో విభేదించింది.

బ్రిటన్ ఆతురతతో ఉంది, హాంకాంగ్ లోని వ్యాపార ప్రయోజనాలను రక్షించుకోవడానికి మావోతో చర్చలు జరపమని దాని వ్యాపార వర్గాలు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నాయి. చైనా భూభాగంలోని అత్యధిక భాగం మావో యొక్క కమ్యూనిస్టు పార్టీ ఆధీనంలో ఉన్నందున చైనాను గుర్తించడం తప్ప మరొక మార్గం లేదని బ్రిటిష్ అవగాహన. మావో వద్ద సదభిప్రాయాన్ని పొందడంలో భాగంగా పెకింగ్ లోని బ్రిటిష్ కాన్సుల్ జనరల్ , చాంగ్ కై షేక్ నేతృత్వం లోని జాతీయ ప్రభుత్వానికి గుర్తింపును ఉపసంహరించుకోవాలన్న బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయానికి సంబంధించిన వివరణ పత్రాన్ని 1950, జనవరి 7న చైనా ప్రధాని చౌ ఎన్-లైకి అందచేశాడు. యాదృచ్చికంగా నెహ్రూ కు పటేల్ లేఖ కూడా నవంబరు 7ననే వ్రాయడం జరిగింది.

హాంకాంగ్ విషయంలో మావోతో ఒక ఒప్పందానికి రావడం కోసం కొత్త పాలనకు దౌత్యపరమైన చట్టబద్ధత ఇవ్వడానికి ఇతర కామన్వెల్త్ సభ్యులను కూడా బ్రిటన్ ప్రోత్సహించింది. ఇండియా 1950, జనవరి 1న చైనాను గుర్తించింది. పాకిస్తాన్ అదేపని జనవరి 4న చేసింది మరియు శ్రీలంక చైనా ప్రజా రిపబ్లిక్ ను (PRCను)జనవరి 7న గుర్తించింది. జనవరి ఆఖరినాటికి మొత్తం కామన్వెల్త్ దేశాలన్నీ ప్రజా చైనా రిపబ్లిక్ (PRC) యొక్క కొత్త కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని చట్టబద్ధంగా గుర్తించాయి.

అతను పండాను కౌగలించుకోవడానికి ఆసక్తిగల నిజమైన నీలం సోషలిస్టు అయినందున నెహ్రూ చైనాను బ్రిటన్ కన్నా ఒక వారం ముందు గుర్తించలేదు. బ్రిటన్ మార్గనిర్దేశంలో పనిచేస్తున్నట్లు కనపడడానికి అతను ఇష్టపడకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఆర్కైవ్ల రికార్డుల ప్రకారం గుర్తింపు మంజూరును ప్రకటించడానికి సరైన సమయంపై వ్యాఖ్యానిస్తూ నెహ్రూ ఈ విధంగా వ్రాశాడు, " మన నిర్ణయం మనదే, అయితే మనం ఇతరులను సంప్రదిస్తాము. (కామన్వెల్త్) విదేశాంగ శాఖ మంత్రుల సమావేశం నేపథ్యంలో మనం ఏమైనా నిర్ణయం తీసుకుంటే ఆలస్యమవడానికి తోడు మనం స్వతంత్రంగా వ్యవహరించలేమనే అర్థం కూడా వస్తుంది. చైనాలో మన స్థానాన్ని ఇది బాగా ప్రభావితం చేస్తుంది."

# చైనాపై అమెరికా వ్యూహం

కమ్యూనిస్టు చైనా పట్ల బ్రిటిష్ వాదనలను అమెరికా వ్యతిరేకించనూ లేదు,సోవియట్ యూనియన్ నుండి దూరంగా ఉంచడానికి చైనాను ఆదరించాలనే ఆలోచనను వ్యతిరేకించనూ లేదు. అయినప్పటికీ అది కొరియా యుద్ధంలో చిక్కుకొని ఉన్నందున, మరియు టిటో యొక్క లక్షణాల వంటివి మావోలో ఉన్నాయో లేదో అంచనా వెయ్యడానికి మరింత సమయాన్ని కోరుకున్నందున అమెరికా ఎటువంటి ఆతురతతోనూ లేదు.

కాంగ్రెస్ రికార్డుల ప్రకారం అమెరికా వ్యూహం ఇదీ: "మనం వారితో (చైనా వారితో) మాట్లాడలేకపోతే టిటో మాదిరిగా చైనా నాయకుడు మావోను మనం చేయాలని ఏదైతే మనం అనుకుంటున్నామో దానిని చెయ్యగలమని ఎప్పటికీ ఆశించలేము. "అందుచేత శ్రీ అచెసన్ కమ్యూనిస్టు చైనాను గుర్తించాలని, వారిని ఐక్యరాజ్యసమితిలోకి అనుమతించాలని అనుకుంటున్నాడు. కానీ ఇప్పుడే కాదు. అతను వారిని కొంతసేపు మథన పెట్టాలని అనుకుంటున్నాడు. కొంత అయిష్టతను ప్రదర్శిస్తే వారితో బాగా కలిసిపోవచ్చని అతను ఆశిస్తున్నాడు. కొరియా యుద్ధంలో

పాల్గొనకుండా ఉండేటందుకు లంచంగా కమ్యూనిస్టు చైనాను వత్తిడిలో గుర్తించామని రష్యా కమ్యూనిస్టులు మరి ఏ ఇతర కమ్యూనిస్టులు భావించకుండా ఉండడానికి, కొరియా యుద్ధం ముగిసేవరకు వేచిఉండాలని అతను అనుకుంటున్నాడు."

జోసెఫ్ బి. టిటో సోవియట్ శిబిరం నుండి వెలుపలికి వచ్చి, స్టాలిన్ ను బహిరంగంగా వ్యతిరేకించిన కమ్యూనిస్టు నాయకుడు. కమ్యూనిస్టుగా కన్నా ఎక్కువగా జాతీయవాది అయిన మావో సోవియట్ శిబిరం నుండి వెలుపలికి వస్తాడని చాలామంది ఊహించారు. కమ్యూనిజం విస్తరణను అడ్డుకోవడానికి చైనా-సోవియట్ల ఐక్యతను విచ్ఛిన్నం చెయ్యడం ముఖ్యమైనదనేది ఆంగ్లో-అమెరికన్ బృహత్తర వ్యూహం.

భారతీయ వ్యూహాత్మక దృక్పథంపై బ్రిటిష్ ప్రభావం 1950ల ప్రారంభంలో చెక్కుచెదరకుండా ఉన్నదని అర్థంచేసుకోవడం చాలా ముఖ్యం. 1947, ఆగస్టు 15న ఎర్రకోటపై భారత జాతీయజెండాను ఎగరవేసినంతనే బ్రిటిష్ ఇంటలిజెన్స్ విభాగం M15 గాలిలో కలిసిపోయిందని, నెహ్రూ విదేశాంగ విధానాన్ని రూపుదిద్దడానికి అనువుగా ఇంటలిజెన్స్ విభాగం  నెహ్రూ ఆధీనంలో ఉన్నదని అనుకోవడం అమాయకత్వం అవుతుంది. భారత దేశం స్వాతంత్రం పొందేనాటికి బ్రిటిష్ M15 తో పాటు అమెరికా ఇంటలిజెన్స్ విభాగం CIA కూడా బాగా లోతుగా పాతుకుపోయి ఉన్నాయి. రెండవ ప్రపంచ యుద్ధంలో క్షీణిస్తున్న బ్రిటిష్ సామ్రాజ్యం యొక్క ఆహ్వానంపై 2,00,000 అమెరికా సైనికులతో పాటు CIA కూడా ఇండియాకు వచ్చింది. 1942నుండి 1946 వరకు భారతీయ వ్యాపార, అధికారస్వామ్య (బ్యూరోక్రాటిక్, రాజకీయ ఉన్నత వర్గాలతో సంబంధాలను పెంపొందించుకోవడానికి ఈ అవకాశాన్ని1942నుండి 1946 వరకు CIA ఉపయోగించుకుంది.

ఇంటలిజెన్స్ బ్యూరో (IB) యొక్క మొదటి భారత డైరెక్టర్  T.G. సంజీవి 1949నాటికే మూడువారాల అమెరికా పర్యటనలో ఉన్నాడు. సోవియట్ నియంత్రణ వ్యూహానికి పితామహుడు/తండ్రి అయిన  జార్జ్ కెన్నన్ పట్టుబట్టడంతో అక్కడ అతనికి ఘనస్వాగతం లభించింది. పాల్ మైఖేల్ Mc గార్ యొక్క చారిత్రిక రచన ప్రకారం "తన ప్రభుత్వానికి తెలియకుండా అతను తరచుగా స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవలసి వచ్చింది" అనీ మరియు "తన ప్రభుత్వ అధికారిక వైఖరితో సంబంధం లేకుండా, అనధికారిక సంబంధాలను కొనసాగించడాన్నితాను ఆహ్వానిస్తానని ..."  సంజీవి అతని అమెరికన్ సహచరులకు సమాచారం ఇచ్చాడు.

1947 నుండి 1971 వరకు డెల్హీలోని అమెరికా రాయబార కార్యాలయం, రెండు సైనిక విమానాలను  అవి అక్కడినుండి ఇచ్చానుసారం ఇండియా లోపలా వెలుపలా తిరగ గలిగే విధంగా డెల్హీవిమానాశ్రయంలో శాశ్వతంగా నిలిపి ఉంచే  ప్రత్యేక అధికారాన్ని కలిగి ఉంది. ఇండియా ఆంగ్లో-అమెరికన్ కక్ష్యలోనే ఉన్నదని, మరియు కమ్యూనిస్టు శిబిరం వైపుకు మళ్లడం లేదని నిర్ధారించడానికి 1956 వరకు అమెరికా పాత బ్రిటిష్ నిర్మాణంపైనే ఆధారపడింది. అయినప్పటికీ వారు 1950ల ప్రారంభం నుండే భారత దేశం యొక్క దేశ నిర్మాణ ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొనడానికి ఫోర్డ్ ఫౌండేషన్, రాక్ ఫెల్లర్  ఫౌండేషన్ వంటివాటిని ఉపయోగించి తమ ధన బలాన్ని(సున్నితమైన శక్తిని) ప్రయోగించారు. భారత దేశం అలీనవిధానాన్ని అనుసరిస్తున్నానని ప్రకటించినప్పటికీ అది ఆచరణలో నిర్మాణాత్మకంగానూ, వ్యూహాత్మకంగానూ అమెరికా నేతృత్వంలోని ఉదారవాద అంతర్జాతీయ విధానం పక్షంలో ఉంది. 1950ల ప్రారంభంలో నెహ్రూ చైనా పట్ల అనుసరించిన విధానం చాలా వరకు అమెరికా యొక్క వ్యూహాత్మక మద్దతు ఉన్న బ్రిటిష్ విధానం. సూయెజ్ సంక్షోభం తరువాత, యూరోపియన్ సామ్రాజ్యం చివరకు పతనమైన తరువాత చైనా పట్ల భారత విధానాన్ని ప్రభావితం చెయ్యడంలో అమెరికా వారు మరింత చురుకుగా వ్యవహరించారు. అమెరికా అనుకూల మితవాదుల మరియు పటేల్, రామ మనోహర్ లోహియా, మినూ మసానీ మరి అనేక మంది భారత రాజకీయాలలోని మధ్యేవాదుల ద్వారా దీనికి బీజాలు 1950ల ప్రారంభంలోనే నాటారు.

1957 నుండి తన చైనా విధానాన్ని భారత దేశం మార్చుకొని; టిబెట్ సమస్యను అంతర్జాతీయం చెయ్యడంలో అమెరికాతో సహకరించింది, చైనాకు వ్యతిరేకంగా మరింత ఘర్షణ వైఖరిని అవలంబించింది. ఇది వ్యర్థమైన యుద్ధానికి దారితీసింది. అది కమ్యూనిస్టు శిబిరంలో చీలికను తీసుకు రావడానికి అమెరికాకు మాత్రమే తోడ్పడింది.

Dr అతుల్ భరద్వాజ్, లండన్ లోని సిటీ యూనివర్సిటీలో అంతర్జాతీయ రాజకీయ విభాగంలో గౌరవ సహ పరిశోధకుడు. ఇండియా-అమెరికా సంబంధాలు (1942-62): రూటెడ్ ఇన్ ద లిబరల్ ఇంటర్నేషనల్ ఆర్డర్ (రూట్ లెడ్జ్, 2019) అనే గ్రంధాన్ని వ్రాశారు. [Rooted in the Liberal International Order (Routledge, 2019)

ట్విట్టర్, ఫేస్ బుక్ లలో షేర్ చెయ్యండి.

# SARDAR PATEL'S TIBET LETTER WAS SHORT ON FACTS

LAW SCHOOL POLICY Atul Bhardwaj
22 Jun 2020

## An Analysis of the early years of Sino-India Relations.

Sardar Patel's famous, 7 November 1950 letter to Nehru on the situation in Tibet has been relied on to shift part of the blame of the ongoing India-China conflict onto Nehru. In this post, I will look at the credentials of the letter itself.

The letter was the first frontal attack on the foreign policy Nehru was pursuing in the beginning of 1950s. The letter has had a huge impact in shaping India's attitude towards China and in convincing many Indians that China cannot be trusted. The letter is frequently used to show how cunning the Chinese are and how naive Nehru was in trusting them. But the question is how accurate are the facts presented in Patel's letter? For example, at one place in the letter Patel wrote:

"During the last several months, outside the Russian camp, we have practically been alone in championing the cause of Chinese entry into the UNO, and in securing from the Americans assurances on the question of Formosa?"

The scrutiny of historical facts suggest that Patel's assessment of international debates on recognition of communist China were inaccurate. Nehru was not alone in recognizing China and he was not the only leader in the non-communist camp who was keen that the People's Republic of China (PRC) replace the Republic of China (ROC) in the United Nations Security Council. Such myths continue to proliferate because very little effort goes into examining the international context in which Patel's letter was written and the factors that influenced Nehru's decision.

On 2 October 1949, Mao Tse-tung, formally proclaimed at the Tiananmen Square that the "war of the people's liberation" was "fundamentally won" and declared that his Government was the sole legal representative of all the people of China. This was one of the biggest geopolitical developments of 1949. The Anglo-Americans got into a huddle to discuss the implications of communist takeover of mainland China. The British and the American views on how to deal with communist China differed.

The US Secretary of State Dean Acheson and British Foreign Secretary Ernest Bevin met to sort out the differences. Finally, the two agreed to pursue independent China policies. The Anglo-American views on how to deal with communist China differed mainly because London had more to lose by distancing itself from Beijing than Washington. According to discussion in the British cabinet in late 1940s:

"The Americans had smaller commercial interests in China than the UnitedKingdom, and there were signs that they wish to cut their losses there at an earlier stage than we should and to proceed at

once to a policy of economic warfare against the Communists…. We should discourage other governments, particularly the Americans, from doing anything to wage economic warfare."

The US State Department held a China Round Table from 6 to 8 October 1949 in which the British Foreign Secretary Bevin presented his case for abandoning Chiang-Kai-Sheik in favour of Mao-Se-tung. The sentiment that emerged from the meeting in favoured giving recognition to China and seating it the UN. However, America differed with Britain on the timing of building diplomatic ties with Red China.

Britain was in a hurry, its business community was putting pressure on the government to negotiate with Mao and secure its commercial interests in Hong Kong. The British understanding was that there was no option but to recognize China because Mao's communist party controlled maximum Chinese territory. As a part of its policy to remain in Mao's good books on 7 January 1950 the British Consul General in Beijing handed over the note to the Chinese premier Chou En-lai regarding the British government's decision to withdraw recognition from the Nationalists led by Chiang-Kai-Sheik. Coincidentally Patel's letter to Nehru was also dated 7 November.

In order to make a deal with Mao on Hong Kong, Britain also coaxed other Commonwealth members to give diplomatic legitimacy to the new regime. India recognised China on 1 January 1950. Pakistan did it on 4 January and Sri Lanka approved PRC on 7 January. By the end of January, almost the entire set of commonwealth countries had legitimized the PRC's new communist government.

Nehru recognized China a week prior to Britain not because he was a true-blue socialist eager to hug the panda. It was mainly because he did not want to appear to be guided by Britain. According to archival records, commenting on the right timing to announce the grant of recognition, Nehru wrote, "Our decision will be our own, though of course we shall consult others. For us to take any action in the wake of (Commonwealth) Foreign Ministers' Conference, apart from the delay involved, would also mean that we could not act independently. This might well affect our position in China."

# American Strategy on China

America was neither opposed to British overtures towards Red China nor was it opposed to the idea of courting China to wean it away from the Soviet Union. However, the US was in no hurry because it was engaged in the Korean War and it wanted more time to evaluate Mao's Tito like traits.

According to the Congressional Records the American strategy was: "If we can't talk to them (China) we can never hope to make a Tito out of China's communist leader Mao Se-tung- and that's what we want to do. "So Mr. Acheson intends to recognise China's reds -and let them in the UN. But not right now. He wants to let them stew awhile. He thinks we'll get along better with them if we are a little reluctant. And he wants to wait till the Korean War is over, so no Russian Red or any other Red will think we gave Red China recognition under pressure as a bribe to stay out of the Korean War."

Joseph B. Tito, Yugoslavia was the communist leader to come out of the Soviet Camp and openly opposed Stalin. Many expected Mao – a nationalist more than a communist – to eject out of the Soviet bloc. Causing the Sino-Soviet split became an important part of the Anglo-American grand strategy to contain the spread of communism.

It is important to understand that in the early 1950s Britain's influence on Indian strategic outlook was intact.  It would is naive to imagine that the MI5, the British intelligence arm vanished into thin air after the unfurling of Indian flag at the Red Fort on 15 August 1947, and Nehru had full agency under his command to shape India's foreign policy. At the time of independence along with MI5 the CIA American intelligence arm, was also well entrenched in India. The American intelligence came to India along with 200,000 US soldiers during the second war at the invitation of a declining British empire. From 1942-46, the CIA used the opportunity to develop links with the Indian business, bureaucratic, and political elite.

As early as June 1949, the first Indian director of the Intelligence Bureau (IB), TG Sanjevi was on a three-week tour of America, where he received a warm welcome at the insistence of George Kennan, the father of Soviet containment strategy. According to Paul Michael Mc.Garr's historical work, Sanjevi informed his American counterparts "he frequently had to take independent action without the knowledge of his government," and, "regardless of the official attitude of his government, he would welcome the continuance of . . . unofficial contacts."

From 1947 to 1971 the American Embassy in New Delhi enjoyed the exclusive privilege having two military planes positioned permanently at the Delhi Airport, which could be flown at will within and outside India. Till about 1956, the US relied on old British structures to ensure that India remained within the Anglo-American orbit and not drift away towards the communist bloc. However, they launched their soft-power – Ford and Rockefeller Foundations – to get directly involved in India's nation-building processes from the early 1950s. Although India claimed non-alignment, structurally and strategically it was aligned to the liberal international order, led by America. The approach Nehru followed on China, in the early 1950s, was largely the British line, which had the tacit approval of America. Post-Suez crisis, after the final demise of the European empire, Americans became more active in influencing India's China policy, the seeds for which had been sown in the early 1950s through pro-American right-wingers and centrists in Indian politics, like Patel and Ram Manohar Lohia, Minoo Masani and many others.

From 1957 onwards India did change its China policy; cooperated with America in internationalizing the Tibet issue and adopted a more confrontationist stance against China, which led to a futile war that only helped America to drive a wedge in the Communist bloc.

Dr Atul Bhardwaj, Honorary Research Fellow in the Department of International Politics at City, University of London. He is the author of India-America Relations (1942-62): Rooted in the Liberal International Order (Routledge, 2019)

SHARE THIS: Twitter , Facebook